అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 233. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.04.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## ట్రంప్ బాధితులకు అండగా ఉంటాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు విద్యార్థులకు తమ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీనిచ్చారు. అమెరికాలో లీగల్ సెల్‌ను ఏర్పాటు చేయటం ద్వారా వారిని అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు. అమెరికాలోని డల్లాస్‌లో సోమవారం నిర్వహించిన తెలంగాణ అవతరణ వేడుకలు, బీఆర్ఎస్ రజతోత్సవాల్లో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టటం ద్వారా మాతృభూమి రుణం తీర్చుకోవాలంటూ ఆయన ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌గా తాము ఓట్లలో వెనుకబడ్డామేమోగానీ, రాష్ట్రాన్ని ప్రేమించటంలో ఎప్పుడూ వెనుకబడలేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనలో కేవలం పదేండ్ల వ్యవధిలోనే తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు. పొజీషన్(అధికారం)లో ఉన్నా.. అపొజీషన్ (ప్రతిపక్షం)లో ఉన్నా తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధే తమకు ముఖ్యమని వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలకనుగుణంగా అందరం కలసి పని చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఎన్నో కలలు గని ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని, ఆ కలలు సాకారం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం ముందు జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఔటర్ రింగు రోడ్డు వరకూ పరిధిని నిర్దేశించి హైడ్రాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ, ప్రజా ఆస్తులను పరిరక్షించడంతోపాటు, ప్రకృతి వైపరీత్యాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు అండగా ఉండేలా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేసిందన్నారు. ఆ దిశగా అందరూ కలసి పని చేయాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారని, రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గీతం చాటి చెబుతోందని తెలిపారు. ఆ లక్ష్యాలు నెరవేరేందుకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు.

# నేతన్నకు భరోసా పథకం మార్గదర్శకాలు విడుదల

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన చేనేత అభయహస్తంలో భాగంగా 'తెలంగాణ నేతన్నకు భరోసా' పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. బడ్జెట్‌లో రూ.48 కోట్లు కేటాయించింది. ఏడాదికి రెండు విడతలుగా నేత, దాని అను బంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం అందజేయనుంది. దీంతో నాలుగు వేల మంది చేనేత కార్మికులకు లబ్దిచేకూరనుంది. తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈమేరకు మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. నేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పని చేస్తున్న నేత కార్మికులకు రూ.18వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారు చేయబడిన యూనిక్ లోగోను జత చేస్తామని వివరించారు. తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను, నేత కార్మికుల వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు. తద్వారా చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జియో ట్యాగ్ చేసిన మరమగ్గాలపై పని చేసే కార్మికులు, ప్రీలూమ్, ఇతర పనులు డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్న కార్మికులు ఈ పథకానికి అర్హులని మంత్రి పేర్కొన్నారు.




జియో ట్యాగ్ చేసిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి ఏడాదికి రెండు విడతలుగా (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు, అక్టోబర్ నుంచి మార్చి వరకు) నేత కార్మికునికి రూ. 9వేలు, అనుబంధ కార్మికునికి రూ. 3 వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేస్తే మొత్తం ప్రోత్సాహకం చేనేత, అనుబంధ కార్మికులకు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# 24గంటలూ అందుబాటులో ఉండాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వానాకాలం రాబోతున్న తరుణంలో 'మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్' ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఆయన ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపులతో బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వానాకాలం సన్నద్ధతపై సీఎం సమీక్షించారు. వాతావరణ శాఖ సూచనలకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమ స్యలు తలెత్తకుండా




పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభా గాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ నాలుగు విభా గాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేం దుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సర్కార్ ఖర్చు చేసింది రూ.31 కోట్లే

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మిస్‌వరల్డ్ పోటీలపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.31 కోట్లు ఖర్చు చేసిందనీ, అందులో రూ.21 కోట్లు స్పాన్సర్ల ద్వారానే వచ్చాయని చెప్పారు. మరో రూ.12 కోట్లకు సంబంధించి వివిధ కంపెనీలతో ఒప్పందాలున్నాయని గుర్తు చేశారు. వారు హామీ ఇచ్చిన మొత్తాన్ని చెల్లిస్తే సర్కార్‌పై నయాపైసా భారం పడబోదనీ, ఒక వేళ ఆ మొత్తం రాకుంటే రూ.10 కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉందని చెప్పారు. రూ.200 కోట్లు ఖర్చు చేశారన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను కొట్టి పారేశారు. మిస్ వరల్డ్ పోటీదారులకు 30తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధమని పేర్కొన్నారు. పోటీదారులకు బంగారం, ఇతర బహుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. "మిస్ వరల్డ్ పోటీలకు రూ.200 కోట్లు ఎక్కడ ఖర్చయ్యాయో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు చెప్పాలి. తెలంగాణ భవన్‌కు రావాలా? ఆబిడ్స్ చౌరస్తాకు రావాలా? ఆరోపణలు నిరూపించకుంటే ముక్కు నేలకు రాయాలి" అని మంత్రి జూపల్లి సవాల్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లకుపైగా ఖర్చు చేశారని తెలిపారు. ఇంత పెద్ద ఈవెంట్‌ను తక్కువ ఖర్చుతో ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. చౌమ హల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేట్ భోజనానికి రూ.లక్ష ఖర్చు చేశారనేది అవాస్తమనీ, ఒక్కో ప్లేట్‌కు రూ.8,200




మాత్రమేనని స్పష్టం చేశారు. మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను మంత్రి జూపల్లి ఖండించారు. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదనీ, మిస్ ఇంగ్లాండ్‌ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకూ ఉండేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ పోటీలు విజయవంత మయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ హన్మంతు జండగే, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె.లక్ష్మి పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఔట్‌సోర్సింగ్ ఉత్తర్వులు రద్దు?

హైదరాబాద్‌బ్యూరో :అమృత్ తెలంగాణ: ఆర్టీసీలో ఔట్‌సోర్సింగ్ నియామకాలకు సంబం ధించి యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని రవాణాశాఖ ఉన్నతాధికారులు ఆదేశించినట్టు తెలిసింది. రెండ్రోజుల్లో వీటిని రద్దు చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ ఉత్తర్వుల రద్దుపై ఇప్పటికే బస్‌భవన్‌లోని చీఫ్ పర్సనల్ మేనేజర్ (సీపీఎమ్)కు సమాచారం ఇచ్చినట్టు తెలుస్తుంది. ఆర్టీసీలో ఔట్‌సోర్సింగ్ ద్వారా 300 మంది కండక్టర్లను రిక్రూట్ చేసుకోవాలని యాజమాన్యం భావించి, గత నెల 8వ తేదీ రీజినల్ మేనేజర్లకు సర్క్యులర్లు పంపిన విషయం తెలిసిందే. అయితే దీనికి సంబంధించి అధికారికంగా ఎలాంటి దరఖాస్తుల్నీ స్వీకరించలేదని సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ అంశంపై ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర చర్చే జరిగింది. ఆర్టీసీలోని కార్మిక సంఘాలన్నీ ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాయి. ఆందోళనలకూ సిద్ధమవుతున్నాయి. ఇటీవలే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక సంఘాలతో జరిపిన చర్చల్లో ఆర్టీసీలో ఖాళీల భర్తీ డిమాండ్ కూడా ఉంది.

ప్రభుత్వం అనుమతి ఇచ్చిన 3,035 ఖాళీ పోస్టుల్లో కండక్టర్ పోస్టులు లేవనీ, వాటిని కూడా కలిపి నోటిఫికేషన్లు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరాయి. దీనికి ఆయన అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ ద్వారా కండక్టర్ నియామకాలు చేపట్టా లని యాజమాన్యం ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీ యాంశమైంది. ఈ అంశంపై రవాణాశాఖ ఉన్నతా ధికారులు ఆర్టీసీ యాజమాన్యాన్ని తప్పుపట్టినట్టు సమాచారం. ప్రభుత్వ అనుమతి లేకుండా, తమకు ఎలాంటి సమాచారం లేకుండా, నియామకాలకు సంబం ధించి ఉత్తర్వులు ఎలా ఇస్తారని ప్రశ్నించినట్టు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో వెంటనే ఆ ఉత్తర్వుల్ని రద్దు చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించినట్టు తెలిసింది. మంగళవారం ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలోని రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వద్ద చర్చ జరిగినట్టు విశ్వసనీయ సమాచారం. అలాగే ఎలక్ట్రిక్ అద్దె బస్సుల్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, ఆర్టీసీలకు ఇవ్వాలనే అంశంపై ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కేంద్ర రవాణాశాఖ మంత్రి కుమారస్వామికి రాసిన లేఖపై కూడా చర్చ జరిగినట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం రాలేదని ఉన్నతాధికారులు తెలిపారు. మరోవైపు ఈ వారంలోనే ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మిక సంఘాలతో భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చిస్తారని భావిస్తున్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 9,404 మంది మహిళా అభ్యర్థుల ఉత్తీర్ణత

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు లింగ ప్రాతినిధ్యంలో పురోగతిని చూపిస్తున్నాయి. ఈ ఫలితాల ప్రకారం రికార్డు స్థాయిలో 9,404 మంది మహిళా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. 2017 తరువాత మహిళా అభ్యర్థులు ఈ స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం ఇదే మొదటిసారి. 2017లో 7,137 మంది (14.1 శాతం) మహిళా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. తాజాగా మళ్లీ 9,404 మంది (17.3 శాతం) మహిళా అభ్యర్థులు ఉత్తర్ణీత సాధించడం ఎక్కువ మంది మహిళలు స్టెమ్ కోర్సుల్లోకి ప్రవేశించేలా ప్రోత్సహిస్తుందని విద్యా రంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. మోషన్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ నితిన్ విజరు మాట్లాడుతూ మహిళా అభ్యర్థులు సానుకూల ధోరణిలో విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. 2023లో ఐఐటిల్లో కొత్తగా 1,364 బిటెక్ సీట్లు పెంచడం, అలాగే, 20 శాతం మహిళా సూపర్‌న్యూమరీ కోటా జతచేయడంతో మహిళా అభ్యర్థులకు అవకాశాలు పెరిగాయని తెలిపారు. మహిళా అభ్యర్థుల ఉత్తీర్ణత సంఖ్య పెరుగుతుండటం, వారికి అవకాశాలు కూడా పెరుగుతుండటంతో భవిష్యత్‌లో దేశంలోని ప్రధాన సాంకేతిక సంస్థల్లో లింగ ప్రాతినిధ్యంలో అంతరాలు తగ్గుతాయనే విశ్వాసం కలుగుతుందని అన్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025కి మొత్తంగా దాదాపు 1.90 లక్షల మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో సుమారు 43 వేల మంది మహిళా అభ్యర్థులు. ఐఐటీల్లో 20 శాతం మహిళా సూపర్‌న్యూమరీ కోటా అమలు



కొనసాగుతున్న కారణంగా అఖిల భారత ర్యాంకుల్లో టాప్- 25 వేల వరకూ ర్యాంకుల్లో నిలిచిన మహిళలకు ప్రవేశం లభించే అవకాశం ఉంది.కాగా, మేలో జరిగిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్ష కఠినంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా గణితం పేపరు చాలా కష్టంగా ఉందని చెప్పారు. సమాధానాలు రాబట్టడానికి ఎక్కువ సమయం తీసుకునే ప్రశ్నలు ఉన్నాయని తెలిపారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం పేపర్లు కూడా ఇదే విధంగా ఉన్నాయని చెప్పారు.

# జీ7 నుంచి భారత్‌కు అందని ఆహ్వానం

అల్బెర్టాఅమృత్ తెలంగాణ: : కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేండ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోడీ దూరంగా ఉండనున్నట్టు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోడీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో




ప్రధాని మోడీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోడీ పాల్గొనకపోవడం ఆరేండ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేండ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివ ృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తరువాత జరిగిన పరిణామాలను చర్చించడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి 16 ప్రతిపక్ష పార్టీల నేతలు సంయుక్తంగా లేఖ రాశారు. "మా సమిష్టి, అత్యవసర అభ్యర్థనను ఇండియా బ్లాక్ నాయకులమైన మేము పునరుద్ఘాటిస్తున్నాం. ఉగ్రవాద దాడి, పూంచ్, ఉరి, రాజౌరిలలో పౌరుల హత్య, కాల్పుల విరమణ ప్రకటనలు, జాతీయ భద్రత, విదేశాంగ విధానంపై దాని ప్రభావాల గురించి దేశం ఎదుర్కొంటున్న పరిస్థితిపై తీవ్ర ప్రశ్నలు ఉన్నాయి. భారతదేశ వైఖరిపై అంతర్జాతీయ సమాజంతో చర్చించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇచ్చాం. ప్రభుత్వం పార్లమెంటుకు కాకుండా విదేశాలకు, మీడియాకు వివ రించింది. దేశ ప్రజలను, వారు ఎన్నుకున్న ప్రతినిధులను చీకటిలో ఉంచింది. అందువల్ల, అఖిలపక్ష నాయకులు తిరిగి వచ్చిన వెంటనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మీరు త్వరగా, సానుకూలంగా స్పందిస్తారని విశ్వసిస్తున్నాం" అని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కె.సి వేణుగోపాల్ (కాంగ్రెస్), అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), టిఆర్ బాలు (డీఎంకే), కె. రాధాకృష్ణన్ (సీపీఐ(ఎం)), అరవింద్ గణపతి సావంత్ (శివసేన-ఠాక్రే), అభరు కుమార్ సిన్హా



(ఆర్జేడీ), మియాన్ అల్తాఫ్ అహ్మద్ (నేషనల్ కాన్ఫరెన్స్), ఈటి మహమ్మద్ బషీర్ (ఐయూఎంఎల్), కె.సుబ్బరాయన్ (సీపీఐ), ఎన్.కె ప్రేమచంద్రన్ (ఆర్ఎస్పీ), జోబా మాఝీ, విజరు కుమార్ హన్స్‌దక్ (జెఎంఎం), తిరుమావళవన్ (వీసీకే), కె. ఫ్రాన్సిస్ జార్జ్ (కేరళ కాంగ్రెస్), దుర్కై వైకో (ఎండిఎంకె), రాజారామ్ సింగ్ (సీపీఐ(ఎంఎల్)ఎల్) సంతకాలు చేశారు. అంతకుముందు ఢిల్లీలో ఇండియా బ్లాక్ పార్టీలు సమావేశం అయ్యాయి.

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టండి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో నిమగ్నమైన ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, బాధ్యతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాధాన్యత గల ప్రాంతాల్లో డ్రెయిన్‌లు పూర్తిగా శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పని ప్రమాణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మలేరియా దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయాలనీ ఆదేశించారు.గ్రామ, వార్డు వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాల పునః ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు, బడి బాట కార్యక్రమం, చిన్న మరమ్మత్తులు, యూనిఫాం కుట్టింపు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా చర్చించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు అదనపు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సిఈ ఓ గోవింద్, పి డి డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డి పి ఓ శ్రీనివాస్, డి ఈ ఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**చుట్టుపక్కల గ్రామాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా విస్తృత ప్రచారం చేయాలి**
**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**
**విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించాలి**
**పాత భవనాలు ఏమైన ఉంటే వాటి వివరాలు**
**పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉంచాలి**
**జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభంకానున్న**
**సందర్భంగా పాఠశాల గదులు, టాయిలెట్స్, కిచెన్ షెడ్స్, శుభ్రపరచాలి**
**బియ్యం, తదితర సరుకులు పై ప్రత్యేక దృష్టి సారించి చెడిపోయిన**
**సరుకులు ఏమైన ఉంటే తీసివేయాలిబీ**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : బడి బాట, పాఠశాల ప్రారంభ సన్నద్ధత, జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలల నమోదును పెంచడానికి MEOలు/సెక్టార్ ఆఫీసర్ O/O DEO తీసుకున్న చర్యలు (MEOలు, సెక్టార్ ఆఫీసర్ రాబోయే కార్యాచరణ ప్రణాళిక నమోదు కోసం ఓపెన్ స్కూల్ సర్వే పురోగతి ఫాలో అప్ (ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, DRDO కార్యాచరణ ప్రణాళిక ఉల్లాస్ సర్వే పురోగతి / నమోదు కోసం దశలు (DDAE, DRDO కార్యాచరణ ప్రణాళిక నోట్ బుక్, టెక్స్ట్ బుక్, వర్క్ బుక్ పంపిణీ (మండలం / స్కూల్ వారీగా నివేదిక) నోట్ బుక్ మేనేజర్ కార్యాచరణ ప్రణాళిక యూనిఫాం కుట్టు పురోగతి నివేదిక (DRDO మండలాల వారీగా పురోగతి / మొత్తాన్ని సంబంధిత , పట్టణ ప్రాంతాలకు కూడా మున్సిపల్ కమిషనర్. పని ప్రదేశం పిల్లల సర్వే, ఆపరేషన్ స్మైల్ / ముస్కాన్ రక్షించబడిన పిల్లల నమోదు / విద్య స్థితి. పలు అంశాల పై సీఈఓ, డి ఆర్డి ఏ, , GM DIC ED SC కార్పొరేషన్, DSCDO DWO, DMWO, AD మైన్స్ మున్సిపల్ కమీషనర్ DTDO గిరిజన సంక్షేమం, విద్యా శాఖ, DCPO (పిల్లల రక్షణ), AC/DC లేబర్ సెక్టార్ అధికారులు MINE టెక్స్ట్ బుక్ కోఆర్డినేటర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షా నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా చుట్టుపక్కల గ్రామాల పిల్లలు ఎక్కువగా పాఠశాలకు వచ్చే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లోని సౌకర్యాల గురించి

విస్తృత ప్రచారం, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా త్వరలో చేపట్టబోయే బడిబాట కార్యక్రమంలో కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

బడిబాట బీ

బడిబాట షెడ్యూల్ 2025 రోజువారీ కార్యక్రమాలు ఇవే..

జూన్ 6న స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించాలి.

జూన్ 7న ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించాలి.

జూన్ 8, 9, 10 తేదీల్లో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేయాలి. అలాగే గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేపట్టాలి. గ్రామాల్లోని డ్రాపౌట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా ఏర్పాట్లు చేయాలి. ప్రత్యేకావసరాలున్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలి.

జూన్ 11వ తేదీన జూన్ 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుంది.

జూన్ 12న అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలి. అదేరోజు బడిలో చేరిన విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలతోపాటు యూనిఫాం కూడా అందించాలి.

జూన్ 13న ప్రజాప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులతో మీటింగ్ ఏర్పాటు చేసి సామూహిక అక్షరాభ్యాసం, బాలసభ నిర్వహించాలి.

జూన్ 16న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (లిప్) దినోత్సవం జరపాలి.

జూన్ 17న అన్ని పాఠశాలలలో సమీకృత విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి. బాలికా వివాహాలు, చిన్నారులపై వేధింపులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలి.

జూన్ 18న తల్లిదండ్రులను, గ్రామస్థులను పాఠశాలలకు ఆహ్వానించి తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన డిజిటలీకరణ, ఇతర ఆధునిక సౌకర్యాలను చూపించి, వాటి గురించి వివరించాలి.

జూన్ 19న బడిబాట ముగింపు రోజు. ఈ రోజున విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయాలి. పాఠశాలలో చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అలాగే విద్యార్థుల క్రీడలకు అనువుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పాఠశాలలో మరమ్మత్తులు చేపట్టి పాఠశాలలను జూన్ 12 నాటికి అందుబాటులో ఉంచాలని అలాగే పాఠశాల ప్రహరీ గోడ తో పాటు ఎంట్రన్స్ గేటుకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. పిల్లల విద్యా ప్రమాణాలు పెరగాలంటే గుణాత్మకమైన విద్యతోపాటు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

యూనిఫాం :

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు shg గ్రూప్ ల ద్వారా స్థిచ్చింగ్ ఇవ్వడం జరిగిందని జూన్ 1st wek loga పూర్తి చేయాలని, మొత్తం 58557 కుట్టవలసినవి బాలికలు 26666, బాలురు 28,891 అందులో 32,-23 కుట్టినవి, కుట్టవలసినవి 26530

ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ లో బడి మానివేసిన వారిని ఎంతమందిని గుర్తించారు, ఎంతమంది స్కూల్, కాలేజ్, తదితర ఈ 5 సంవత్సరాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని ఆపరేషన్ మష్కాన్ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు

నోట్ బుక్స్, తదితర మండలాలకు చేరుకున్న వివరాలను అడిగి తెలుసుకొని స్కూల్ వారీగా ఎన్ని బుక్స్ వచ్చాయో వివరాలు నమోదు చేసుకోవాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, meo లు , కాంప్లెక్స్ HM lu, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

# క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగగలరు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలి.**
**ముగిసిన సమ్మర్ క్యాం.**
**350 మంది పిల్లలకు సర్టిఫికెట్ల అందజేత.**
**నెలరోజుల పాటు కొనసాగిన సమ్మర్ క్యాం.**
**సమ్మర్ క్యాంప్ నందు విద్యార్థిని విద్యార్థులకు చక్కటి అంశాలు బోధన.**
**చక్కటి అలవాట్లు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి.**
**విద్యార్థులచే కళా ప్రదర్శనలు, పోలీసు జాగిలాలచే ప్రత్యేక ప్రదర్శన.**
**సమ్మర్ క్యాంపు విజయవంతానికి కృషి చేసిన సిబ్బందికి, ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.**








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లాలోని చిన్నారులు, పిల్లలకు ఆటవిడుపుగా వేసవి కాలం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లాలో నాలుగు చోట్ల నెలరోజులపాటుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు, నార్నూర్ ఇంద్రవెల్లి ఇచ్చోడ లలో వేసవి శిబిరాలను సమ్మర్ క్యాంపలను నిర్వహించి ఈరోజు ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు చోట్ల జిల్లా వ్యాప్తంగా దాదాపు 600 మంది విద్యార్థులు సమ్మర్ క్యాంపుల నందు పాల్గొనడం జరిగింది. ఈరోజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి చిన్నారుల కరతాల ధ్వనుల నడుమ ఘన స్వాగతాన్ని పలికారు. తదుపరి చిన్నారులచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు, యోగ కరాటే నందు చిన్నారులు నెలరోజుల పాటు తీసుకున్న శిక్షణను ప్రదర్శించారు. తదుపరి జిల్లా పోలీసు జాగిలాల బృందం పోలీసు జాగిలాలు చేసే వివిధ రకాలైనటువంటి విధులను చిన్నారులకు సవివరంగా వివరించి, ప్రదర్శన చేశారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా క్రమశిక్షణ ను తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. పిల్లలకు క్రమశిక్షణతో పాటుగా వ్యాయామ శారీరక అలవాట్లను తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం మహాభాగ్యంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకున్నప్పుడు దానికి మించిన ఆస్తులు లేకుండా ఉంటాయని తెలిపారు. ప్రతిరోజు ఏదైనా ఒక మంచి అలవాటును అలవర్చుకోవాలని తెలిపారు. ఏదైనా ఒక హాబీ ఏర్పాటు చేసుకొని దానిని కచ్చితంగా పాటించే దిశగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఏర్పాటు చేసుకోవాల్సిన హాబీలలో పుస్తకాలు చదవడం, డాన్సింగ్, శారీరకంగా కష్టపడే ఆటలు, వంటలు, గార్డెనింగ్ ఇలాంటివి నేర్చుకోవాలని తెలిపారు. వీటివల్ల ఓర్పు వినయం మంచి అలవాట్లు వస్తాయని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతానికి కృషి చేసిన రిజర్వ్ సిబ్బంది మరియు యోగా టీచర్,కరాటే టీచర్, గేమ్స్ టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐ సిహెచ్ కరుణాకర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, రిజర్వ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ: నిర్మల్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పాఠశాలలో తరగతిగదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్ధావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి



తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత అన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు, ఇదివరకు టీబీ మందులను వాడిన వారు, వాళ్ళ కుటుంబ సభ్యులు డయాబెటిక్, బీడీలు, పొగ తాగే వాళు, బిఎంఐ 18 కన్నా తక్కువ ఉన్నవాళ్ల, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని, అనుమానితులను గుర్తించి టీబీ,తెమడ పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి వచ్చిన వారికి ఉచితంగా మందులు, ఆరు నెలల వరకు పోషణ భత్యం, పోషకాహారం తీసుకోవడానికి వెయ్యి రూపాయలు పారితోషకాన్ని అందిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, స్రవంతి రెడ్డి, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, లింగం, బిగిందర్, జేత్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం..

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఓఆర్ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేసిందని ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. తంగళ్ళపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులు మంగళవారం నుండి మొదలయ్యాయి. మొదటి రోజు చింతల్ తానా, గండి లచ్చపేట గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ సదస్సులను ఆర్డిఓ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించబడతాయన్నారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ సదస్సు ఉంటుందని, ఆయా గ్రామాల రైతులు భూ సమస్యల ఉన్నవారు వచ్చి దరఖాస్తు అందించవచ్చు అన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయబడుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి వాటిని పరిష్కరిస్తారన్నారు. డిజిటల్ సైన్, పట్టా పాస్ బుక్కు వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆర్ ఓ ఆర్ 2025 చట్టం ప్రకారం సమస్యలు పరిష్కారానికి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సాదాభయనమ, లావని పట్టా తదితర వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. రైతు చనిపోతే వారసులకు విరాస చేయడం వంటి కూడా పరిష్కారం అవుతాయి అన్నారు. రైతులందరూ ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# అందించిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఢిల్లీ నందు సైబర్ శిక్షణ పరీక్షలో జిల్లాకు మొదటి మూడు ర్యాంకులు.
సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ.
ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ వారి నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ లాబ్ ద్వారా 15 రోజుల శిక్షణ.
శిక్షణలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల పోలీస్ సిబ్బంది, జిల్లాకు చెందిన సిబ్బందికి దేశంలోనే మొదటి మూడు ర్యాంకులు
శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: జిల్లాలోని పోలీసు సిబ్బందికి అధునాతన, నూతన, సాంకేతికత పరిజ్ఞానం అందజేయడం జరిగిందని దానిని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల ను అడ్డుకునేందుకు మరియు సైబర్ నేరగాలను పట్టుకునే దిశగా ఇండియన్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ వారు డిజిటల్ ఇన్వెస్టిగేషన్ అండ్ సైబర్ ఫోరెన్సిక్ అంశం నందు దేశ రాజధాని డిల్లీ లో వివిధ రాష్ట్రాలలో సైబర్ క్రైమ్ పై పనిచేసే పోలీసు సిబ్బంది చే గత నెల 19వ తారీఖు నుండి 30వ తారీఖు వరకు 15 రోజుల పాటు దేశంలోని పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు పోలీసు సిబ్బంది

1) పి గోపికృష్ణ - రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్.
2) ఎం ఏ రియాజ్ - సైబర్ ల్యాబ్ కానిస్టేబుల్.
3) జి త్రిశూల్ - సైబర్ ల్యాబ్ కానిస్టేబుల్. లు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం నందు ఈ ముగ్గురిని మూడు వివిధ గ్రూపుల నందు ఉంచి అందజేసిన శిక్షణలో సిటిఎఫ్ (capture the flags) పరీక్ష నందు పరీక్షలు నిర్వహించగా, ఏం ఏ రియాస్ నాయకత్వం వహించిన బృంద దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ ఆధ్వర్యంలోని బృందం రెండవ స్థానం, త్రిశూల్ ఆధ్వర్యంలోని బృందం మూడవ స్థానాన్ని సంపాదించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారు సిబ్బందిని ఆహ్వానించి, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. దేశంలోనే ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను శిఖర స్థాయికి చేసినందుకు ప్రశంసించారు. జిల్లాలో పోలీసు సిబ్బంది ప్రస్తుతం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి కృషి చేయాలని తెలిపారు . జిల్లాలో సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నూతనంగా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలను ప్రజలకు తెలియజేసే చైతన్య పరచాలని సూచించారు.

# భూ సమస్యలు ఉన్నరైతులు,ప్రజలు రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన మూడవ విడత రెవెన్యూ సదస్సులు
భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి నూతన రెవెన్యూ చట్టం
జిల్లా పాలనాధికారి రాజర్షి షా









ఈ రోజు నుండి మొదలైన భూ భారతి రెవెన్యూ సదస్సులు మూడవ విడత కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఇచ్చోడ మండలం మండలం ఆదేగమ కె గ్రామ పంచాయితీ కార్యాలయం లో దరఖాస్తులను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,

అమృత్ తెలంగాణ: మంగళవారం నేరడిగొండ మండలం అరెపల్లి, ఇచ్చోడ మండలం ఆదేగాం కే లలో భూ భారతి రెవెన్యు సదస్సులలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి దరఖాస్తులను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం -2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు జూన్ 3 వ తేదీ నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్నరైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో భోరజ్ మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు, ఈ సారి రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని,ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి టామ్ టామ్ ద్వారా ప్రజలకు సమాచారం అందించడం జరిగిందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు,

సదస్సులలో ప్రత్యేక హెల్ప్

దేస్కులను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు, జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేవిధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలను ఏమైన ఉంటే పరిష్కరించుకోవాలని, అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని, గ్రామ ప్రజలు వెంటనే అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని , అధికారులు గ్రామాల్లో ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు మీ గ్రామాల్లోనే ఉంటారు గనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 0ఎర్కొన్నారు ఈ సదస్సులో నేరడిగొండ, ఇచ్చోడ మండలాల తహసీల్దార్లు, కలిమ్ సత్యనారాయణ, పంచాయితి సెక్రటరి, ఆపరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఐటిఐలో దరఖాస్తుల ఆహ్వానం ..

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ, ప్రయివేట్ ఐటిఐ కళాశాలలో మొదటి రెండవ సంవత్సరం విద్యా సంవత్సరాలకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిరిసిల్ల ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26/27 విద్యా సంవత్సరానికి ఐటిఐ కళాశాలలో చేరే విద్యార్థులు తమ తమ దరఖాస్తులను ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూన్ రెండవ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తులు ప్రారంభమయ్యాయి అని జూన్ 21వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేసుకోవచ్చున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ పదవ తరగతి మెమో, కుల ధ్రువీకరణ పత్రము, టీసి, ఆరు తరగతులు తెలంగాణలో చదువుకున్నట్లు ధ్రువకరించే పత్రాలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. విద్యారహత, కోర్సు,సిలబస్ తదితర వివరాలు ఆన్లైన్లో పొందుపరిచాయన్నారు. వాటిని చూసుకుంటూ విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు కోరారు.

# సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశము




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బో జ్జు పటేల్



హాజరైన కార్యకర్తలు

అమృత తెలంగాణ ఖానాపూర్ : “పెంబి మండల కాంగ్రెస్ పార్టీ” ముఖ్య కార్యకర్తలతో లిఖానాపూర్ శాసన సభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ముఖా - ముఖి సమావేశం.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు అబ్జర్వర్, యం.డి అవేజ్ చంద్రశేఖర్ గౌడ్ ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి మరియు గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఇప్పటికే మీకు హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయడం జరిగింది అలాగే ఇంకా మిగిలి ఉన్న మీ గ్రామాభివృద్ధి కార్యక్రమాలు కూడా నా దృష్టికి తీసుకురావాలని, ఆ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. “తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నిర్ణయాలు, పథకాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత మీది - అర్హులైన కార్యకర్తలని ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదని అన్నారు.” అలాగే ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పని చేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి కార్యకర్తకు, ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు , స్వప్నల్ రెడ్డి, ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగాలా భూషణ్ మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించి, పూజలు చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



ఆడే గజేందర్ సన్మానిస్తున్న దృశ్యం



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : నూతన ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా అందుబాటులో లేనందున ఈ రోజు వదూర్ గ్రామస్తుల, విడిసి సభ్యుల ఆహ్వానం మేరకు నూతన ఆలయాన్ని సందర్శించిన ఆడే గజేందర్ ముత్యాలమ్మ ఆలయం వద్ద షేడ్, సిసి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి కృషి చేస్తా - ఆడే గజేందర్ నేడు నేరడిగొండ మండలంలోని వదూర్ గ్రామంలో ఇటీవలే నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయాన్ని గ్రామస్తుల, విడిసి సభ్యులతో కలిసి సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆలయం వద్ద షేడ్, సిసి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విడిసి సభ్యుల, నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆత్మ గౌరవంతో బతకడమే ప్రభుత్వ లక్ష్యం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల



సమావేశంలో మాట్లాడుతున్న బత్తుల రమేష్

అమృత్ తెలంగాణన్యూస్ : నేడు సోనాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు మంజూరు పత్రాలను అందజేసి భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లిసోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు గుడ్డ ఇల్లు తప్పనిసరి అన్న ఉద్దేశంతో ప్రతి పేదవాడు ఆత్మగౌరారంతో జీవించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో ఇల్లును నిర్మించుకోనే సదుపాయం కల్పించిందని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క నియోజకవర్గ ఇన్చార్జ్ లిఆడే గజేందర్

ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, మరియు లబ్ధిదారులు నాగరాజు, లక్ష్మణ్, కిరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఇంచార్జి తాహసీల్దార్




రాయికల్: అమృత్ తెలంగాణ: మండలంలోని సింగర్ రావు పేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా 10వేల రూపాయల లంచం తీసుకుంటూ ఇన్చార్జి తహసీల్దార్ జె.గణేష్ తో పాటుగా ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ ఎండీ ముజాఫర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినట్లు ఏసిబి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని సింగర్ రావు పేట గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి సర్వేనెంబర్ 991/5/1/2లో 1.025 భూమి పట్టా మార్పిడి విషయంలో బాధితుడిని 15వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం సాయంత్రం రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల బృందం దాడులు నిర్వహించి తహసీల్దార్ తో పాటుగా మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ ను అదుపులోకి తీసుకొని కరీంనగర్ లోని ఏసిబి ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరిచి,కేసు దర్యాప్తు కోసం తదుపరి రిమాండ్ కు తరలించనున్నట్లు ఏసిబి డిఎస్పీ వెల్లడించారు.ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో ప్రజలు అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నందు,వాట్సప్ 9440446106 ద్వారా సంప్రదించాలని,బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

# కామారెడ్డిలో గంజాయి పట్టివేత..

కామారెడ్డి :అమృత్ తెలంగాణ: కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిధిలో రూ 6 లక్షల విలువ చేసే గంజాయిని సాధించినట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సంపత్ కుమార్ తెలిపారు. నిజమాబాద్ జిల్లా (ప్రొహిబిషన్) ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి కామారెడ్డి జల్లా ఎక్సైజ్డ్ సూరపతాన్ డెంట్ బి.హన్మంతరావు ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో సంబాల్ పూర్ నుండి నాందేడు వెళ్ళు నాగవల్లిఎక్స్ప్రెస్ తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒక అనుమానస్పదమైన బ్యాగులో సుమారు (12) పన్నెండు కిలోల ఎండు గంటాయి లభించిందని ఎక్సైజ్ సీఐ సంపత్ తెలిపారు. నిందితులు కోసం గాలింపు కొనసాగుతుందని, గంజాయి కానీ ఇతర మత్తు పదార్థాలు కానీ అమ్మిన రవాణా చేసిన, సేవించిన ఎన్సీపీఎస్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై. ఏం. వికమ్ కుమార్, కామారెడ్డి ఆర్పిఎఫ్ ఎస్ఐ, వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ రవీంద్ర బాబు, సిబ్బంది



దేవకుమార్, ఎం.కె. ఆవార్, నరేష్ నాడీ, శ్రీరాగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోండి..

కమ్మర్ పల్లి :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులలో ఉచిత విద్యను అందిస్తుందని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావంతులు కావాలని మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలు తెరిచేలోగానే అన్ని పుస్తకాలను అందజేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్ లు, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, రాగి జావ అందించడం జరుగుతుందన్నారు. అధునాతన గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్లతో పాటు ఆత్మరక్షణ విషయంలో విద్యార్థినీలకు కరాటే శిక్షణ తదితర అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో అందుబాటులో ఉంచిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవడానికి వారి పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ఈ సంవత్సరం మండలంలో ప్రాథమికోన్నత, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను ముందస్తుగానే ఇస్తున్నామన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అయిన రోజునే విద్యార్థులకు పుస్తకాలు అందజేయాలని



ఆయన ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో బషీరాబాద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు శ్రీనివాస మూర్తి, బంతిలాల్, దేవన్న, రాకేష్, రాజకిరణ్, మధుషకర్, సీఆర్పీలు బి. అంజయ్య, పి. అంజయ్య, రాజేష్, లలిత, రతన్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ చెక్ పోస్ట్ ను పరిశీలించిన సిఐ..

కమ్మర్ పల్లి :అమృత్ తెలంగాణ: బక్రీద్ పండగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా జరక్కుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రం శివారులోని జంబి హనుమాన్ దేవాలయం సమీపంలో 63వ నంబర్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తో కలిసి జగిత్యాల జిల్లా మెట్ పల్లి వైపు నుండి వచ్చే వాహనాలను, కమ్మర్ పల్లి నుండి మెట్ పల్లి వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. బక్రీద్ నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పశువుల ఆక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ప్రజలు కూడా ఎక్కడైనా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు గాని, డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సిఐ వెంకటేశ్వర్లు ప్రజలకు విన్నవించారు.

నకిలీ విత్తనాలు అనుకొని

జాతి రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద వాహనానికి చేస్తున్న సమయంలో విత్తనాల లోడుతో వెళ్తున్న లారీని పోలీసులు ఆపారు. అందులో ఉన్న విత్తనాలు పరిశీలించిన భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి పరిశీలించారు.విత్తనాలు నకిలీవేమోనన్న అనుమానంతో లారీని పక్కకు ఆపించారు. విత్తనాలను నిర్ధారించుకునేందుకు మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ కి సమాచారం అందించడంతో ఆమె చెక్ పోస్ట్ వద్దకు చేరుకొని విత్తనాలకు సంబంధించిన రసీదులన్నింటి పరిశీలించి నకిలీ విత్తనాలు కావని చెప్పడంతో లారీని పోలీసులు వదిలేశారు.

# భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ముధోల్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి అన్నారు. ముధోల్ మండలంలోని చింతకుంట లో తహశీల్దార్ శ్రీలత , రాం టేక్ గ్రామంలో ఆర్ఐ నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు మంగళవారం ప్రారంభించారు. అయితే రాం టెక్ గ్రామ రెవెన్యూ సదస్సును ఆర్డీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే గ్రామాలకు రెవెన్యు అధికారులను రప్పించి తమ సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రతిష్టాత్మకమైన



కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందని అన్నారు. పట్టాపాస్ బుక్ లలో తప్పులు దొర్లడం తదితర అంశాల గురించి భూ సమస్యకు సంబంధించిన ప్రతి అంశం గురించి రైతులు నేరుగా ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లయితే 100% పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. చింతకుంట గ్రామ రెవెన్యూ సదస్సులో 21 దరఖాస్తులు, రాంటెక్ సదస్సు లో 46 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.


# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు..

జన్నారం : అమృత్ తెలంగాణ: భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మండల తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జన్నారంలోని రేండ్లగూడ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. భూ సమస్యలపై ప్రజలు, రైతులు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తహశీల్దార్ స్పష్టం చేశారు. అలాగే మండలంలోని రాంపూర్ గ్రామంలో భూ రెవెన్యూ సదస్సును గ్రామపంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామం నుంచి రైతులు ఇచ్చిన



దరఖాస్తులను స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆన్లైన్ మీ సేవ కేంద్రాల్లో ఇచ్చిన దరఖాస్తులు కాకుండా, నేరుగా ఇప్పుడు ఇచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిష్కరిస్తామన్నారు. ఈ భూ రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ అల్లం రవి ఆర్ ఐ లు బాను చందర్, జాడి గంగరాజా, కార్యదర్శి శ్రీనివాస్ దాముఖ కరుణాకర్ అల్లం వెంకటరాజ్యం బోర్లకుంట ప్రభుదాస్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.


# ఫ్లాప్ అవుతున్నా.. ఈ పాప స్టెప్పులకు కోట్లే!



2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. ఒకప్పటి మిస్ యూనివర్స్, బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశీ రౌతేలా చేసిన సినిమాలు తక్కువే అయిన పాపులారిటీ మాత్రం చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా కమర్షియల్ యాడ్స్, ఫోటోషూట్ లతో ఊర్వశీ దేశ వ్యాప్తంగా విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. అందుకే ఆమె కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే చేస్తోన్న హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో కూడా ఊర్వశీ హాట్ ఫేవరేట్ గా మారిపోయింది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీ సాంగ్ లో ఈ బ్యూటీ డాన్స్ చేసింది. ఆ సాంగ్ కోసం కోటికి పైగానే రెమ్యునరేషన్ ని ఊర్వశీ అందుకుందంట. తరువాత ఏజెంట్, పవన్ కళ్యాణ్ బ్రో, రామ్ పోతినేని స్కంద సినిమాలలో ఈ భామ ఐటెం సాంగ్స్ చేసింది. 2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. కోటి నుంచి రెండు కోట్ల మధ్యనే సినిమాకి ఆమె డిమాండ్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. అయిన కూడా టాలీవుడ్ దర్శక, నిర్మాతలు కచ్చితంగా తమ చిత్రాలలో ఐటెం సాంగ్స్ కి ఊర్వశీ అయితేనే బెటర్ అని అనుకుంటున్నారు. రెమ్యునరేషన్ ఎంతైనా చెల్లించి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ కారణంగా ఈ బ్యూటీకి పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి. హీరోయిన్స్ ఈ మధ్యకాలంలో ఐటెం సాంగ్స్ కి సిద్ధమైపోయారు.

# లక్షల్లో ఎగవేసారని శృంగార నటి లబోదిబో

హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. గాడ్ ఫాదర్ లేని చోట నటిగా ఎదగాలంటే చాలా వేధింపులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో తనకు అలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని ఈ నటి గతంలో వెల్లడించింది. కానీ తప్పదు.. కాలగమనంలో చాలా రాజీపడాల్సి వచ్చిందని అంగీకరించింది. ప్రతిభతో కొన్నేళ్ల పాటు నటనలో కొనసాగి చివరికి శృంగార సినిమాల్లోను నటించాల్సిన వచ్చింది. నిజానికి అందం, ప్రతిభ కంటే ఇండస్ట్రీలో తన స్థాయిని, స్థానాన్ని నిర్ధేశించే ఇంకా ఎన్నో విషయాలు ఉంటాయని ఈ నటి లైఫ్ నిరూపించింది. సీరియల్స్పై సమంత కామెడీ ప్రయోగం ప్రస్తుతం సోషల్ మీడియాల్లో తన గోడు వెల్లబోసుకుంటున్న ఈ బ్యూటీ పేరు షెర్లిన్ చోప్రా. అందరికీ సుపరిచితమైన నటి. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ తనదైన అందం, నట ప్రతిభతో కట్టి పడేసిన



షెర్లిన్ ఆ తర్వాత కెరీర్ స్ట్రగుల్ నుంచి బయటపడేందుకు చాలా సాహసాలు చేసింది. ముఖ్యంగా హిందీ సినీపరిశ్రమలో రాణించాలనే తన కలను నెరవేర్చుకోలేకపోయింది. ఇటీవల ఈ బ్యూటీ శృంగార చిత్రాలకు పరిమితమైంది. అయితే షెర్లిన్ తనకు జరిగిన ఒకానొక మోసం గురించి బహిరంగంగా వెల్లడించింది. తనతో మూడు శృంగార చిత్రాలు తీసి చెల్లించాల్సిన 48లక్షల పారితోషికాన్ని చిత్రనిర్మాత ఎగవేసాడని షెర్లిన్ ఆరోపించింది. అమ్మాయిలతో డర్టీ పని చేయమని బలవంతం చేసి, చివరికి డబ్బు ఎగవేసారని, నైతికత టాటాల్ని చూసి నేర్చుకోవాలని షెర్లిన్ వ్యాఖ్యానించింది. డబ్బు అడిగినందుకు బెదిరించారని కూడా వాపోయింది. టాటాలు నిజాయితీగా వ్యాపారం చేస్తారు. కానీ ఇక్కడ నిర్మాతలు కళాకారులను బెదిరిస్తారని అంది. పూర్తిగా తన బకాయి వసూలు చేసే వరకూ సదరు నిర్మాతను వదిలిపెట్టేది లేదని కూడా షెర్లిన్ వార్నింగ్ ఇచ్చింది. చెల్లించకుండా ఎగ్గొట్టిన పెండింగ్ పేమెంట్ 48 లక్షలు ఎలా అయినా వసూలు చేస్తానని షెర్లిన్ శపథం చేసింది. తనకు దుర్గామాత ఆశీస్సులు ఉన్నాయని కూడా ఈ సందర్భంగా తెలిపింది.

# జలకాలాటలో ప్రియాంక చోప్రా

ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్లో స్విమ్మింగ్ పూల్లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. సీరియ ల్స్పై సమంత కామెడీ ప్రయోగం తాజాగా హైదరాబాద్లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జల కన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్స్టాగ్రామ్లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్



ఫాలోవర్స్ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్లుగా రెగ్యులర్గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది.






అన్వేషిజైన్ హాట్ ఇన్ బ్లాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com